www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 8 ఏప్రిల్ 2023
5
చిత్తూరు



సిఆర్ఎస్ పారిశుధ్య కార్మికుల పోరాట విజయం

రేణిగుంట : సిఆర్ఎస్‌లో పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల పోరాటం ఫలించింది. కొత్త కాంట్రాక్టు వచ్చిన తరువాత 25 మంది పారిశుధ్య కార్మికులను పనిలోనుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో వారు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గేటు దగ్గర ధర్నాలు చేసి వినతిపత్రాలు అందజేశారు. దీంతో ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి కార్మికులను పనిలో చేర్చుకున్నారు. విజయవాడ నుంచి రైల్వే కాంట్రాక్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నర్సింహులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వారికి సిఐటియు మండల కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. పోరాటానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు తెలిపిన మజ్దూర్ యూనియన్ నాయకులు సురేంద్రరెడ్డి, ఎర్రబాబు, సంగ్ నాయకులు శ్రీనివాసులు, సిఐటియు జిల్లా నాయకులు బాలసుబ్రమణ్యం, మునిరాజా, లక్ష్మి, కాంట్రాక్టర్ సురేష్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయ ఖాళీలపై...

శ్వేత పత్రం విడుదల చేయాలి

సిపియస్ కమిటీ అంటే పక్కదోవ పట్టించడమే : యుటిఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి బాబురెడ్డి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 55 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్క డిఎస్సీ నిర్వహించకపోగా ఉపాధ్యాయుల పై అదనపు భారాన్ని మోపుతూ, అయోమయ స్థితిలో ఇబ్బందులకు గురి చేస్తున్న దారుణ పరిస్థితి ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఖాళీల భర్తీ కోసం డిఎస్సీ పెట్టాలని యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. ఎన్.పి.ఎస్/సి.పి.ఎస్. రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఊపందుకొంటున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరి పెన్షన్ పథకం గురించి ఉద్యోగులు చెప్పే అభ్యంతరాలు పరిశీలించేందుకు కమిటీ వేయడం అంటే ఉద్యమాలను పక్కదోవ పట్టించడమేనని అన్నారు. శుక్రవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబురెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి తమ మానిఫెస్టోలో సీపీఎస్ రద్దు గురించి చెప్పి మాట తప్పారన్నారు. రాష్ట్రం లోని అన్ని పార్టీలు సి పి ఎస్ పై తమ వైఖరి ఏమిటో స్పష్టంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కోసం, 12వ పి ఆర్ సి అమలు కోసం ఉద్యమించాలని ఆయన అన్నారు.

యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు జాబ్ క్యాలెండర్ ప్రకటన చేయాలన్నారు. ఈ సమావేశం లో యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సోమ శేఖర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి రమణ, జిల్లా సహాధ్యక్షులు రెహానా బేగం, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి జీ. సుధాకర్, అరుణ్ శివ ప్రసాద్, యు టి ఎఫ్ నాయకులు రెడ్డెప్ప నాయుడు, దక్షిణామూర్తి, ఏకాంబరం పాల్గొన్నారు.

నమ్మకంగా కుచ్చుటోపి

● రూ.20కోట్లతో ఉడాయించిన ఎఆర్‌టి జ్యూలరీస్ ● చిత్తూరు, తిరుపతి, మదనపల్లి, రాయచోటీల్లో కేంద్రీకరణ ● లబోదిబోమంటున్న డిపాజిట్‌దార్లు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

'బంగారు నగలపై జీరో వడ్డీ.. లక్ష డిపాజిట్ చేస్తే నెలకు రూ. 12 వేలు ఇస్తాం... ఏడాది తరువాత డిపాజిట్ సొమ్ము తిరిగి తీసుకోవచ్చు... దీపావళి చిట్టీ మీ సొమ్ముకు ఎలాంటి డోకా లేదు... బాండ్లు ఇస్తాం ఎంతైనా డిపాజిట్ చేయండి మీ డబ్బులు తిరిగి వస్తాయి... ఇలా రకరకాల పేర్లతో ఆశ చూపి పేదల సొమ్ము డిపాజిట్ల రూపంలో కాజేసి బోర్డు తిపేసిన ఓ ప్రయివేటు కంపెనీ బండారం చిత్తూరులో బయటపడింది. నమ్మకంగా కుచ్చుటోపీ పెట్టడం షరా మామూలయ్యింది.

తమిళనాడుకు చెందిన ఎఆర్‌టి జ్యూలరీస్ (అబ్రాస్ ట్రయోస్ ప్రయివేటు లిమిటేడ్) చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలో ఏడాది క్రితం ఓ కార్యాలయాన్ని ప్రారంభించింది. చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు జీరో శాతం వడ్డీతో బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ. 4,200 ఇస్తామంటూ పెద్ద ఎత్తున బంగారు ఆభరాలను తమ కంపెనీలో కుదవ పెట్టేలా చేసింది. తమ కంపెనీలో కుదవపెట్టిన ఆభరాలను నగరంలో ఓ ప్రయివేటు బ్యాంకులో కుదవ పెట్టేది. అలాగే డిపాజిట్ దార్లు ఎఆర్‌టి జ్యూలరీస్‌లో లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే వారానికి మూడు వేలు నెలకు రూ. 12 వేలు చొప్పున లక్ష డిపాజిట్ చేసిన వారి ఖాతాల్లో జమ చేయడంతో పాటు ఏడాది తరువాత ఎప్పుడైనా డిపాజిట్ సొమ్ము తిరిగి తీసుకొవచ్చు అని నమ్మబలికింది. ఇలా డిపాజిట్లు సేకరించి కొందరికి వారానికి రూ. 3వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారు. డిపాజిట్ సొమ్ము ఏడాది తరువాత తిరిగి రావడంతో పాటు నెలనెలా రూ. 12 వేలు వస్తోంది కదా అంటూ అనేక మంది ఎఆర్‌టి జ్యూలరీస్‌ను నమ్మి డిపాజిట్లు చేశారు. ఒక్క చిత్తూరులోనే 230 మంది లక్ష రూపాయల చొప్పున డిపాజిట్ చేశారు. ఒక్క చిత్తూరే కాదు ఈ కంపెనీ తిరుపతి నగరంలోనూ 170 మంది డిపాజిట్‌దార్లను మోసం చేసి కోట్ల రూపాయలు కాజేసింది. రాయచోటి, మదనపల్లి ఇలా ఉమ్మడి జిల్లాలో రూ. 15 నుంచి 20 కోట్ల రూపాయలు కాజేసి బోర్డు తిప్పేసింది. కంపెనీ నిర్వాహకులు ఫోన్లు స్విచ్‌ఆఫ్ చేసుకొని పరారయ్యారు.

కీలకంగా వ్యవహరించిన తోటా విజయ్

ఎఆర్‌టి జ్యూలరీస్ ప్రతినిధి అంటూ చిత్తూరులోని కాజూరు రామ్ నగర్‌కు చెందిన వ్యక్తి చిత్తూరు, పరిసర ప్రాంతాల్లోని ప్రజలను నమ్మించి పెద్ద ఎత్తున ఎఆర్‌టి జ్యూలరీస్ కంపెనీలో డిపాజిట్లు చేయించాడు. కొంగారెడ్డిపల్లి బ్రాంచ్‌తో పాటు గాంధీ రోడ్డులో కూడా బ్రాంచ్‌ను ప్రారంభించాడు. చాకచక్యంగ నమ్మించి కోట్లాది రూపాయలు డిపాజిట్లు, దీపావళి చిటీ, గ్రూపు చిట్టీల పేరుతో పేదల సొమ్ముతో పత్తాలేకుండా పోయాడు. చిత్తూరుకు చెందిన స్థానిక వ్యక్తిని నమ్మి చిత్తూరు, గుడిపాల, జీడి నెల్లూరు, ఎస్ఆర్‌పురం, తవణంపల్లి, ఐరాల, పూతలపట్టు ప్రాంతాల నుండీ కొందరు ఎఆర్‌టి జ్యూలరీస్‌లో డిపాజిట్లు చేసి మోసపోయారు. నమ్మించి మోసం చేశారు.



లక్ష్మినగర్ కాలనీలో మూత పడ్డ ఎఆర్‌టి జ్యూలరీస్ ప్రధాన కార్యాలయం



కీలకంగా వ్యవహరించిన చిత్తూరు చెందిన తోటా విజయ్

చీటింగ్ కేసు నమోదు చేయాలి

పుట్టగొడుగాలా పుట్టుకొస్తున్న ఫైనాన్ కంపెనీలపై పోలీసు నిఘా ఉండాలి. పేదలను మోసం చేసి పరారైన ఎఆర్‌టి జ్యూలరీస్ నిర్వాహకులపై కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలి. ఇప్పటికైనా జిల్లాలో బోగస్ కంపెనీలు, ఫైనాస్ కంపెనీల పై దాడులు నిర్వహించి పేదలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం బాధితులకు అండగా నిలవాలి **–వాడా గంగరాజు, సిపిఎం**

జ్యూస్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా పని చేస్తున్న



నేను ఎఆర్‌టి జ్యూలరీస్‌లో లక్ష డిపాజిట్ చేశాను. మూడు నెలలు వారానికి మూడు వేలు చొప్పున బ్యాంకుఖాతాలో వేశారు. ఇది నమ్మి నా స్నేహితులు కూడా డిపాజిట్ చేశారు. కంపెనీ మూసేయడంతో స్నేహితులకు సమాధానం చెప్పలేకున్నా. స్కీమ్‌ల పేరుతో మాసం చేసిన ఎర్ఆర్‌టి జ్యూలరీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి **-ప్రసాద్, కార్మికుడు, ఎస్ఆర్‌పురం మండలం**

12 లక్షలు పోయాయి

ఆర్మీలో పని చేసిన తరువాత ఎలాంటి ఉద్యోగం చేయలేక నావద్ద ఉన్న డబ్బులు మొదట లక్ష డిపాజిట్ చేశాను. నెలకు రూ. 12వేలు నా ఖాతాలో జమ చేశారు. 90 రోజుల తరువాత ఎప్పుడైనా తిరిగి డిపాజిట్ డబ్బులు తీసుకొవచ్చని బాండ్ పేపర్ ఇచ్చారు. నమ్మకంతో మా తండ్రివద్ద ఉన్న 7 లక్షలు డిపాజిట్ చేశాను. నా డబ్బు మరో రెండు లక్షల పైగా డిపాజిట్ చేశాము. మా కుటుంబం రూ. 12 లక్షలు డిపాజిట్ చేసింది. అలాగే ఇంట్లో బంగారం కూడా కుదవ పెట్టాం. స్టార్ హెూటల్స్ లో సమావేశాలు నిర్వహించారు. నమ్మించి మోసం చేశారు



-గోవిందరాజులు, మాజీ ఆర్మీ ఉద్యోగి, నెలవాయి (ఎస్ఆర్‌పురం మండలం)

ప్రార్థన మందిరంలో మజ్జిగ పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న విజయానందరెడ్డి యువసేన

చిత్తూరుఅర్బన్: క్రైస్తవ సోదరుల ముఖ్యమైన పండుగరోజైన గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని శుక్రవారం చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని 39 క్రైస్తవ చర్చిల్లో ఆర్‌టిసి రీజనల్ ఛైర్మెన్ విజయానందరెడ్డి యువసేన 15వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని క్రైస్తవ సోదరుల ముఖ్యమైన రోజైన గుడ్‌ఫ్రైడే రోజున మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన్నట్లు విజయనందరెడ్డి యువ సేన నాయకులు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ సజీవ దహనం కేసులో...

ఐదుగురు సూత్రదారులు

నలుగురు అరెస్టు, పరారీలో ఒకరు

వివాహేతర సంబంధమే కారణం : ఎఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి అర్బన్

సాఫ్ట్‌వేర్ సజీవ దహనం కేసులో వివాహేతర సంబంధమే ప్రధాన కారణమని, హత్యకు ఐదుగురు కీలకంగా వ్యవహరించారని ఎఎస్‌పి వెంకట్రావ్ వెల్లడించారు. ఎ1 బి.రిపంజయ, ఎ2 చాణిక్య ప్రతాప్, ఎ3. పేట గోపీనాథ్‌రెడ్డి, ఎ4.అప్పా రమేష్, ఎ5 అప్పా కుమార్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చాణిక్య ప్రతాప్ పరారీలో ఉండడంతో ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఈనెల ఒకటో తేదీ జరిగిన సాఫ్ట్‌వేర్ హత్యను చంద్రగిరి పోలీసులు ఛేదించారు. గురువారం సాయంత్రం రేకలచెరువు అనుప్పల్లి వద్ద ముద్దాయిలను అరెస్టు చేసి రౌడీషీట్ ఓపెన్ చేశారు. పథకం ప్రకారం హత్య చేయడమే గాక, మరో మూడు వాహనాలను హత్యకు ఉపయోగించారు. చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో ఎఎస్‌పి వెంకట్రావు మీడియాకు వివరాలను వెల్లడించారు.

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోంపల్లి జయరామయ్యకు ఇద్దరు కొడుకులు నాగరాజు, పురుషోత్తం. ఇద్దరూ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగులుగా జీవనం సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన బలిజ కులానికి చెందిన బట్టే రిపంజయ (40), అతని అన్న బట్టే చాణిక్య ప్రతాప్ ఉన్నారు. రిపంజయ భార్య శిరీష సర్పంచిగా ఉన్నారు. జయరామయ్య చిన్న కొడుకు పురుషోత్తంకు రిపంజయ సతీమణితో వివాహేతర సంబంధం ఉండడంతో ఇటీవల ఇరు కుటుంబాల మధ్య వివాదాలు చోటు చేసుకున్నాయి. ఈ తరుణంలో పురుషోత్తంను ఎలాగైనా చంపాలని రిపంజయ ప్రయత్నిస్తున్నాడని గుర్తించి పురుషోత్తంను గ్రామంలో లేకుండా బెంగుళూరుకు పంపారు. అన్న నాగరాజు అనేక రకాలుగా రిపంజయతో సంధి కుదుర్చుకోవాలని ప్రయత్నించాడు. అంతేకాకుండా నాగరాజు రిపంజయకు ఫోన్ చేసి అతనితో అసభ్యంగా మాట్లాడి, ఆ సంభాషణను ఫోన్లో రికార్డు చేసి గ్రామంలో తెలిసిన అందరికీ వినిపించడంతో రిపంజయకు అవమానంగా అనిపించింది. తమ కుటుంబ పరువు తీస్తున్నాడని నాగరాజుపై తీవ్ర కోపాన్ని పెంచుకున్నాడు. రిపంజయ ఈ విషయాన్ని అన్న చాణిక్య ప్రతాప్‌కు తెలియజేసి పథకం ప్రకారం వారిని హత్య చేయించాలని నాగరాజుకు తెలిసిన గోపీనాథ్‌రెడ్డి సాయంతో 'రాజీ' పేరుతో చంద్రగిరికి పిలిపించారు. వారి బంధువులైన బొప్పరాజుపల్లికి చెందిన అన్నదమ్ములు రమేష్, కుమార్ సాయంతో నాగరాజుకు అధిక మోతాదులో మద్యం తాగించి పథకం ప్రకారం బొప్పరాజుపల్లి వద్ద చెట్టుకింద ఊపిరాడకుండా ముక్కు నోరు అదిమి హత్య చేశారు. తరువాత శవాన్ని కారు లోపల ముందు భాగంలో ఉన్న సీటులో పడేసి వారి వెంట తెచ్చుకున్న పెట్రోల్ సాయంతో కారు లోపల, పైన పోసి మంటపెట్టి కారును వాగులోకి తోసేయడానికి ప్రయత్నించారు. ప్రమాదవశాత్తు జరిగినట్లుగా సృష్టించే ప్రయత్నం చేసినా, చంద్రగిరి పోలీసులు హత్యేనని తేల్చి నిందితులను వారం రోజుల్లోనే అదుపులోకి తీసుకున్నారు.



పేదల అభివృద్ధే జగనన్న లక్ష్యం: డిప్యూటీ సీఎం



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

ప్రజాశక్తి-కార్వేటినగరం: పేదల అభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శుక్రవారం సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో కార్వేటినగరం చిన్న దళితవాడ, కుమ్మరగుంటవీధి, ఐటీఐ కాలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిశీలకులు సాయికిషోర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేలపైనే నా నడక, పేదలతో నా ప్రయాణం, పెత్తందారులతోనే నా పోరాటం అన్న నినాధంతో ముందుకొస్తున్న జగనన్నను 2024 ఎన్నికల్లో ఆదిరించాలని పిలుపు నిచ్చారు. రాక్షస మనస్తత్వం ఉన్న వారి మాటలు నమ్మితే సంక్షేమ పథకాలు దూరమవుతాయని చెప్పారు. ప్రతి ఇంటికీ రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. మూడున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కరించిన ఘనత కూడా జగనన్నదేనని తెలిపారు. ఎస్సీలుగా పుట్టాలన్న చంద్రబాబుకోసం కొందరు ఎందుకు తపిస్తున్నారో తెలియడం లేదని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందించి ఇంటి నిర్మాణాలు చేసిన జగనన్నను గ్రామాల్లో ఆరాధ్యదైవంగా భావిస్తున్నారని, ఇంటింటా పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులు పడుతున్నారని అన్నారు. అనంతరం పలువురు మహిళలు ఇంటికి పూత బిల్లులు రాలేదని, ఇళ్ల స్థలాలు కావాలని మంత్రి దష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఉప ముఖ్యమంత్రి అసంపూర్తిగా నిలిచి పోయిన ఇందిరమ్మ ఇళ్ళకు, అదే విధంగా చంద్రబాబు ఒక్కరూపాయి వేసి మోసం చేసిన పక్కాగహాలను త్వరలో రూ.1.50 లక్షలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ గోపి, కో–ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, శేషాద్రి, సచివాలయ సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తా ఇంటింటికీ వెళ్లాలి

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: 'కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని మా నమ్మకం నువ్వే జగనన్న' అనే భరోసా ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత వైయస్సార్ పార్టీ కార్యకర్తల్లో ఉందని చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని శుక్రవారం చిత్తూరులోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. రాబోయే 14 రోజులు ప్రజలతో మమేకమయ్యేలా ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల వరకు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నిరంతరం ప్రజల్లో ఉండాలన్నారు.

పుంగనూరు: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పేద ప్రజలకు మంచి జరిగిందని, తిరిగి వైసీపీని ఆదరించాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పుంగనూరు భగత్ సింగ్ కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పలు ఇళ్లను సందర్శించి ప్రభుత్వం చేసిన మంచి పనిని వివరించాలని నేతలకు సూచించారు. మంత్రి మాట్లాడుతూ గహ సారధులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పలమనేరు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, గహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీలో ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని పలమనేరు శాసన సభ్యులు వెంకటే గౌడ పిలుపునిచ్చారు. శుక్రవారం పలమనేరు మున్సిపాలిటీలో 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్" అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.




పుంగనూరులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి

పెద్దపంజాణి: రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉన్నా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ప్రభుత్వం జగనన్న ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వమేనని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా జగనన్న మా నమ్మకం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ బాగా రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచామని, జగనన్నకి తోడుగా ఉండాలని తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి సర్పంచ్ అఖిల, జాఫర్, చలమంగళం, సర్పంచ్ ఫాజీల లతీఫ్, అబ్బాస్, చిన్నప్ప, సతీష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

సోమల: సదుం మండలం బూరగ మంద పంచాయతీలో ఎంపీటీసీ మల్లికార్జున ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీటీసీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను కుటుంబ సభ్యులకు వివరించి అనంతరం స్టిక్కర్లను వారి ఇళ్లకు అతికించారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని 35వ వార్డు (ఖాదర్ మెరాన్ స్ట్రీట్) మారియమ్మన్ గుడిలో పూజ చేసి ప్రారంభించిన చిత్తూరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, వార్డు సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్స్ తో కలిసి వార్డులో ప్రతి ఇంటి గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందింది లేనిది స్వయంగా అడిగి తెలుసుకునారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ పుష్పలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ స్టేట్ డైరెక్టర్ జ్ఞాన జగదీష్, వైఎసఆర్సిపి కార్పొరేటర్ల పూర్ణ పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు

ఆక్రమణల తొలగింపులో రాజీ ప్రసక్తే లేదు : ఆర్డీవో

ప్రజాశక్తి - కోట

కోట పట్టణంలో దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కోట ఆక్రమణల తొలగింపులో రాజీ ప్రసక్తే లేదని, సర్వే మార్కింగ్ ఎంతవరకూ ఉందో అంతవరకూ పూర్తిస్థాయిలో ఆక్రమణలను త్వరలోనే తొలగిస్తామని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ వెల్లడించారు. ఈ మేరకు కోట ఆక్రమణల తొలగింపుకు సంబంధించి ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాదరావు, వాకాడు సిఐ హరికృష్ణ, వైసిపి నేత నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ భవాని, సర్వేయర్లు హరోహర్, గోపి, ఆర్ అండ్ బి డిఇ అరుణకుమారిలతో కోట క్రాస్ రోడ్డునుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు పరిశీలించారు. వీరితో పాటు వందలాదిమంది వ్యాపారులు నడిచి వచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాద్‌రావు మాట్లాడుతూ కోటలో ఆక్రమణల తొలగింపుపై సర్వే జరిపి మార్కింగ్ వేశారని, ఎవరి దుకాణాలు ఎంత మేర పోయాయో మ్యాప్ వేసి తరువాత నిధులు మంజూరు చేయించుకుని డ్రైనేజీ కాల్వలు కట్టుకోవాలన్నారు. కలెక్టర్‌తో చర్చించి తరువాత చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఎంఎల్ఏ తీరుపై ప్రజలు ధ్వజమెత్తారు. నాలుగేళ్లలో కోట గ్రామానికి ఏం చేశావంటూ ప్రశ్నించారు. వైసిపి నేత నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి సైతం ఎంఎల్ఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగింపులో కాలయాపన తగదని, ముందు ఆక్రమణలను తొలగించాలన్నారు. ఆర్డీవో కిరణ్‌కుమార్ తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.



ఎంఎల్ఏను ప్రశ్నిస్తున్న వైసిపి నాయకుడు వినోద్‌రెడ్డి

కోట గ్రామ మహిళలు కోటలో 4 ఎకరాల 60 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణల్లో ఉందని, ఈ భూమిని స్వాధీనం చేసుకుని ఇంటి స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. మైక్రోటవర్ వద్ద జగనన్న లేఔట్‌లో ఇంటి నివేశన స్థలాలు ఇచ్చారని, అది కోట నుంచి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉందని, అది రద్దు చేసి, కోటలోనే ఇంటి స్థలాలివ్వాలని కోరారు. పల్లమాల తూపిలిపాళెం రోడ్డు మంజూరు కావడంతో ఆక్రమణలు తొలగించాలని ఆర్డీవో ఆదేశించారు. కోట ఆక్రమణలకు సంబంధించి మ్యాప్ ద్వారా ఆక్రమణల జాబితా వారికి, వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. దాదారాయిగుంట స్థలంలో నూతన నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులును ఆదేశించారు.



తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో సమావేశం

పెళ్లి పేరుతో యువకుడి మోసం

కుప్పం-ప్రజాశక్తి: యువతిని పెళ్లి చేసుకుంటానని చెప్పి యువకుడు మోసం చేసిన సంఘటన మండలంలో శుక్రవా రం చోటుచేసుకుంది. వివరాలు...కుప్పం పట్టణానికి చెందిన మణి అనే వ్యక్తికి 17 సంవత్సరాల కుమార్తె ఉంది. యువతి బెంగుళూరులో చదువుకుంటోంది. ఈ క్రమంలో కుప్పానికి చెందిన ఆకాష్ అనే యువకుడు ఆ యువతి చదివే కాలేజ్, హాస్టల్ కు తరచూ వచ్చి ప్రేమిస్తున్నానని వేధించేవాడని, అనంతరం ఆకాష్ మాయమాటలు నమ్మి ఆ యువతి అతడి ప్రేమలో పడింది. లవ్ చేసుకునే సమయంలో నగదు, బంగా రు ఆభరణాలు సైతం ఆకాష్ తీసుకెళ్ళాడని యువతి చెబు తోంది. ఒక సంవత్సరం పూర్తి అయ్యాక వేరే అమ్మాయిని లవ్ చేస్తున్నానని ఆకాష్ యువతికి చెప్పడంతో యువతి ఒప్పు కోలేదు. దీంతో ఆకాష్ యువతిని, కుటుంబాన్ని నాశనం చేస్తా నని బెదిరించాడు. చివరకు గతేడాది ఆగస్టు 17వ తేదీన సమస్యను పరిష్కరించుకుందామని బెంగుళూరులోని ఓ భవనంపైకి యువతిని తీసుకెళ్ళి భవనంపై నుండి క్రిందకు తోసేశాడని యువతి తెలిపింది. దీంతో కోమాలోకి వెళ్లిన కుమార్తెను తల్లిదండ్రులు బెంగుళూరు, చెన్నై నగరాలలోని ప్ర ముఖ ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. కొన్ని నెలల తర్వాత కళ్ళు తెరిచిన యువతికి కాళ్ళు, నడుం విరిగి మంచం మీద చికిత్స పొందుతున్నానని, అడ్డు తొలగించుకోవడానికి ఆకాష్ చేసిన హత్యాప్రయత్నంతోనే మంచాన పడ్డానని యువతి తెలి పింది. ప్రేమ పేరుతో నమ్మించి మానసికంగా, శారీరకంగా అవిటిదాన్ని చేసిన ఆకాష్, అతని కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని యువతి ఫిర్యాదులో పేర్కొంది.

నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాశక్తి-సోమల: మండలంలోని నంజంపేట గ్రామానికి చెందిన ఖిద్మతే ఈ ఖలఖ్ సొసైటీ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ మాసం సందర్భంగా 30 నిరుపేద కుటుంబాలకు 13 రకాల నిత్యావసర సరుకులను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని ముస్లిం యువత నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతూ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్ బాషా, ఖాదరవల్లి, చాన్ బాషా, ఇర్ఫాన్, అమ్ము, రిజ్వాన్, అస్లాం, ఖాదీర్, అబ్బు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

రైతులు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-సోమల: మండలంలో రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు సైట్ అందుబాటులో ఉందని, 2023–24 సంవత్సరానికి గాను తమ పూర్తి వివరాలను రైతులు సైట్‌లో నమోదు చేసుకోవచ్చని స్థానిక వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. శుక్రవారం ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద ఇదివరకే లబ్ధి పొందిన వారు మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా నూతన లబ్ధిదారులు ఉంటే వారు రైతు భరోసా పథకం కింద ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాసు బుక్ జిరాక్స్ తో పాటు రైతు పాస్‌పోర్టు సైజ్ ఫోటోను తీసుకొని రైతు భరోసా కేంద్రంలో గాని, వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని సంప్రదించాలని తెలిపారు.

బకాయిలపై పోరాటం సాగిద్దాం



ప్రజాశక్తి-పలమనేరు: విశ్రాంత ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వ పెన్షన్ల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘం భవనంలో పెన్షనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పీఆర్సీ అరియర్స్ సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం సకాలంలో చెల్లించనందున సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. బకాయిలు ఇతర ఆర్థిక అంశాలపై జిల్లా కమిటీ పిలుపుమేరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొరస్వామి, గురుమూర్తి శెట్టి, రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర ఆలయంలో వసంతోత్సవం



ప్రజాశక్తి-రామకుప్పం: మండల కేంద్రంలో నెలకొని ఉన్న అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా 9వ రోజు వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులకు విశేషంగా అలంకరించి ఆలయ మాడవీధుల్లో స్వామి వార్లను విహరింపజేశారు. భక్తాదులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి రాకతో పార్టీ బలోపేతం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో చేరడంతో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అయిందని మండల బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీలో బిజెపి పెద్దల సమక్షంలో పార్టీలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఉమాపతి, పెద్దపంజాణి మండల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు... మురుగునీటిని మరిచారు



ప్రజాశక్తి-వి.కోట: కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం నిర్మించిన జాతీయ రహదారి మురుగునీటితో నిండి పాదచారులకు, వాహన చోదకులకు ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విల్లుపురం నుండి చెన్నై నగరాలను కలుపుతూ వి.కోట మీదుగా వెళ్తున్న నెం 75 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని నాయకనేరి నుండి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.148 కోట్లను ప్రభుత్వం విడుదల చేసి పనులను పూర్తి చేశారు. వి.కోట పట్టణ సమీపంలోని పేర్నంబట్ రోడ్డు దుర్గా నగర్ వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా మురుగునీటి కాలువల నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయి వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతోంది. దీంతోపాటు మురుగునీరు నిల్వ ఉండడంతో చుట్టు పక్కన నివసిస్తున్న ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతూ రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూయజమానులు జాతీయ రహదారి భూములను, వాగులు, వంకలను ఆక్రమించుకుని దుకాణాలు నిర్మించుకుని మురుగునీరు వెళ్లేందుకు ఉన్న కాలువలను పూడ్చివేశారు. వీటిని అడ్డు కోవలసిన అధికారులు ఉదాసీనంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సత్వరం జాతీయ రహదారిపై మురుగునీటిని తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దళితులపై దాడులు అరికట్టకుంటే ప్రభుత్వాలు కనుమురుగు




ప్రజాశక్తి-పలమనేరు: దేశ, రాష్ట్రాల్లో దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పలమనేరు పట్టణంలో శుక్రవారం సిఐటియు కార్యాలయంలో మద్దెల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు చేయించడంతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని, వాటిని నియంత్రించలేక బిజెపి, వైసీపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం మాట్లాడుతూ దళిత రిజర్వేషన్లతో ఎంపికైన ప్రజా ప్రతినిధులు, దళితులు, మహిళలు, చిన్నారులపై దాడులు చేసి చంపుతుంటే నోరుండి మాట్లాడలేకపోవడం చూస్తుంటే దళిత సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని వీటిని రక్షించాల్సిన ప్రభుత్వాలు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ దళితుల ఓట్లతో గద్దెక్కిన ప్రజా ప్రతినిధులు, దళితులపై దాడులు చేస్తుంటే చోద్యం చూస్తూ ఉండడం ఎంతవరకు సబబని నిలదీశారు. జర్నలిస్టు పాదం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దళితులను అణచివేయాలని చూస్తున్నట్లు రాష్ట్ర సీఎం జగన్ అదే దారిలో ప్రయాణించి దళితులపై దాడులు చేయిస్తున్నారని నిలదీశారు. సిఐటియు నాయకులు గిరిధర్ గుప్త మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘాలు ఐక్యత లేకపోతే భవిష్యత్తులో పాలకులు చేయించే దాడులకు మనుగడ కోల్పోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి జిల్లా నాయకులు దాసరి చంద్ర, మానవ హక్కుల నాయకులు వేలాయుధం, మోహన్ బాబు, బాలచంద్ర, గుర్రప్ప, మంజునాథ్, కళాకారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించండి సారూ!



ప్రజాశక్తి-ఐరాల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో భక్తులకు కాళ్లు కాలుతున్నాయి. ఉదయం 10 గంటల నుండి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్న నేపథ్యంలో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయట కాళ్లు మంటలు అధికమై బొబ్బలెక్కిపోతున్నాయి. అయినా ఆలయంలోని అధికారులు ఆదాయమే పరమావధిగా భావించి భక్తుల సౌకర్యాన్ని పక్కన పెట్టారు. ప్రతి ఏటా కోట్లాది రూపాయలు భక్తుల నుండి ఆదాయం వస్తున్నా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం నామమాత్రంగా ఉన్నాయి. వేసవికాలం వస్తే అన్ని దేవాలయాల వద్ద పరిసర ప్రాంతాల్లో సలువ పందిళ్ళు వేయడం ఆనవాయితీగా వస్తుంది. అయితే కాణిపాకంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గత ఈవోల పరిపాలనలో ఫిబ్రవరి చివరి నుండి జూన్ మొదటి వారం వరకు సలువ పందిళ్ళు వేసి భక్తులకు సౌకర్యం కల్పించేవారు. అయితే గతంలో ఈవో బాధ్యతలు తీసుకున్నప్పుడు కూల్ పెయింట్ పేరుతో నామమాత్రంగా వేశారు. తిరిగి ఈ ఏడాది ఆ పెయింట్ కూడా లేదు. ఈ విషయమై కొంతమంది భక్తులు విమర్శలు సంధిస్తున్నారు. ఇతర ఆలయాల్లో 10 గంటల నుండి సాయంత్రం వరకు నీటి ట్యాంకర్ల ద్వారా పరిసర ప్రాంతాలను నీటితో తడుపుతున్నారు, ఇక్కడ సౌకర్యం ఉన్నా నీటి ట్యాంకరుతో తడిపిన దాఖలాలు లేవు. దీంతో చంటి బిడ్డలు, మహిళలు, వద్ధులు ఎండలో కాళ్లు బొబ్బలెక్కేలా స్వామివారి దర్శనానికి వెళుతున్నారు. వద్ధులైతే క్యూ లైన్‌లో సొమ్మసిల్లి పడిపోతున్నారు. భక్తుల నుండి ఆర్జిత సేవల టిక్కెట్ల రూపంలో లక్షలాది రూపాయలు వసూలు చేసే అధికారులు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

ఘనంగా కుప్పమ్మ వెంకటరెడ్డి దేవేరుల కల్యాణం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని బుక్కాపట్నం పంచాయతీ బోడి రెడ్డి కండిగ గ్రామంలోని శ్రీ కుప్పమ్మ వెంకటరెడ్డి దేవేరుల 23వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయం వద్ద మహిళలు అంబళ్ళు పోసి, పొంగళ్ళు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఉత్సవమూర్తులైన కుప్పమ్మ వెంకటరెడ్డి విగ్రహాలకు పట్టు వస్త్రాలు, పూల హారతులతో అలంకరించి అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం కుప్పమ్మ వెంకటరెడ్డి దేవేరుల ఉత్సవ విగ్రహాలను రథోత్సవంలో అదిష్ఠంపజేసి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయానికి సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టతో పాటు కుంభాభిషేకాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి, ఎంపీపీ అనిత , బుక్కాపట్నం సర్పంచ్ మునిరాజారెడ్డి, మండల వైస్ ఎంపీపీ హరిబాబు, వేపంజేరి మాజీ సర్పంచ్ పెద్దారెడ్డి, వేపంజేరి ఎంపిటిసి రామచంద్రారెడ్డి, కొత్త వెంకటాపురం మాజీ ఎంపిటిసి దేవేందర్ రెడ్డి, వైసీపీ నేతలు దాముశెట్టి, రుద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, కేశవన్, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కాంచీపురంలో పింఛన్ అందజేత



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరం పట్టణానికి చెందిన రషీద్ (87) అనారోగ్యంతో బాధపడుతూ తమిళనాడులోని కాంచీపురంలో చికిత్స పొందుతున్నాడు. దీంతో వాలంటీర్ అబ్దుల్ జైల కాంచీపురం వెళ్లి పింఛన్ అందించారు. దీంతో రషీద్ మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా జగనన్న అందించే పింఛన్ మాత్రం అక్కడికి చేరడం మా అదష్టమన్నారు. అనంతరం సీఎం కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎప్పుడూ ఆయనకు మేము రుణపడి ఉంటాం అని తెలిపారు.

మిట్టపల్లిలో డ్రోన్ సర్వే



ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు గ్రామ పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో రెవెన్యూ, పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రోన్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి భాష మసూద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు భూముల సర్వే నెంబర్లను డ్రోన్ సర్వేతో కచ్చితమైన కొలతలను నమోదు చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వైసీపీ నాయకులు మహబూబ్ బాషా, వీఆర్వో శ్రీనివాసులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ



ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలానికి చెందిన పూలవారి కండ్రిగ, గొడుగు చింత గ్రామాలలో రాస్ కషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం మామిడి రైతులకు పంట యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ మామిడిలో తేనె, మంచ, తామర, కాయతులుచు పురుగుల నివారణకు మెటారిజియం అనిసోప్లిఎ అనే జీవలేంద్ర నాశనమందుతోపాటు వేప నూనె పిచికారీ చేసి వాటి ఉధతిని నియంత్రించుకోవచ్చని తెలియజేశారు. పిండెరాలే నివారణతో పాటు కాయ నాణ్యత పెరగడానికి సూక్ష్మ పోషకాలను పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం ప్రదర్శన క్షేత్రాలు కోసం 30 మంది రైతులకు జీవ సంబంధిత మందు, వేప నూనె, మ్యాంగో స్పెషల్ ఉచితంగా పంపిణీ చేశారు.

బిజెపిలో చేరడం దురదృష్టకరం



ప్రజాశక్తి-పుంగనూరు: మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి మతతత్వ పార్టీ బిజెపిలో చేరడం దురదష్టకరమని జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు సజ్జాద్ భాష శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సజ్జాద్ భాష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా మూడేళ్ల పాటు పనిచేసి గాంధీ కుటుంబానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ ముఖ్యమంత్రి అవకాశం కల్పిస్తే అవకాశం ఉపయోగించుకుని ఈరోజు బిజెపితో చేతులు కలపడం బాధాకరమైన విషయం అన్నారు.

కొనసాగుతున్న గజదాడులు



ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లె పంచాయతీలోని పలువురు రైతుల పంట పొలాలపై ఏనుగుల మంద దాడి చేసి రైతులను తీవ్రంగా నష్టాల ఊబిలోకి నెట్టివేస్తున్నాయి. గత పది రోజులుగా ఈ ప్రాంతంలో నాలుగు ఏనుగులు సంచరిస్తూ ఉండగా ప్రస్తుతం వాటికి మరొక 12 ఏనుగులు జతచేరి మొత్తం 16 ఏనుగులు గుంపుగా తిరుగాడుతూ టమోటా, వరి, మామిడి పంటలపై దాడి చేయడం, పంటలను నష్టపరచడం, పొలాలలో ఉన్న డ్రిప్ పరికరాలు, పివిసి పైపులు ధ్వంసం చేసి రైతులు కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని రైతులు అసలు పంటలు పండించాలంటేనే ఏనుగుల దాడితో వెనకడుగు వేస్తున్నారు. పత్రపల్లి, రాంపల్లి, కొత్తూరు గ్రామాల పరిధిలోని అటవీ సమీప ప్రాంత పంట పొలాలపై దాడులు చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఏనుగుల మంద దాడి విషయాన్ని అటవీ శాఖ సిబ్బందికి తెలియజేసినా వారు రావడం లేదని తామే టపాసులు కొని రాత్రి వేళల్లో ఏనుగుల గుంపు పంట పొలాల పైకి రాగానే టపాసులు కాల్చి ఏనుగులను బెదరగొట్టి తరిమివేస్తున్నామని రైతులు అంటున్నారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేయకుండా శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించి అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. పెద్ద ఉప్పరపల్లి, అన్నెమ్మ గారి పల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాల రైతుల పంట పొలాలపై ఏనుగులు నిత్యం దాడులు చేస్తూ తమ ఉనికిని చాటుతూ రైతుకు ఆవేదనను మిగులుస్తున్నాయి. గురువారం రాత్రి మునీశ్వర రెడ్డి, రఘుపతి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోవిందరెడ్డి అనే రైతుల పంట పొలాలలో ఏనుగుల మంద తిరుగాడి పంట నష్టం కలిగించినట్టు తెలిపారు.

ఉచిత భోజనం




ప్రజాశక్తి-నగరి: స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో రోజా ఛారిటబుల్ ట్రస్టు, శంకరనేత్రాలయ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటివైద్య శిబిరంలో ఐదవ రోజు 400 మంది పేషెంట్లు విచ్చేశారు. వీరికి మంత్రి ఆర్కే రోజా నివాసం వద్ద భోజన సౌకర్యం కల్పించారు. మంత్రి భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి పేషెంట్లకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్‌ఛైర్మన్ బాలన్, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కష్ణమూర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కరణం సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ఎంపిక శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథులుగా షణ్ముగం పిళ్లై, చంద్రశేఖర్ పిళ్లై, జగదీశ్వర పిళ్లైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కార్యవర్గ పదవీకాలం ముగిసినందున నూతన కార్యవర్గంను ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా భాస్కర్ పిళ్లై, ప్రధాన కార్యదర్శిగా రవీంద్ర ప్రసాద్, కోశాధికారిగా సుబ్రహ్మణ్యం పిళ్లై ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన భాస్కర పిళ్లై మాట్లాడుతూ సంఘంతోనే ప్రతి ఒక్కరూ అభివద్ధి చెందుతారని, సంఘంతో అనేక లాభాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కరణం సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా శుక్రవారం పూజలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక గ్రామ దేవత శ్రీ బాటగంగమ్మ ఆలయంలో శుక్రవారం పూజలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు అర్చకులు నాగేంద్ర స్వామి పంచామత అభిషేకం, విశేషపూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయదార్లు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భవించి 75 వసంతాలైన శుభ సందర్భంగా తీర్థం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు అరుణ్ కుమార్, పద్మావతిల ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ ని కమ్మనపల్లి రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక ప్రకటన చేస్తుంది. అదేవిధంగా ఈ సంవత్సరం 'అందరికీ ఆరోగ్యం' కింద సమాజంలోని ప్రతి పౌరుడికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండి, వారి జీవన శైలి వ్యాధులు, కాలుష్యం, ఆహార భద్రత మొదలైన అంశాలపైన అవగాహన కల్పించాలనేది దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి, ఏఎన్ఎం నాగేశ్వరి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమల ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో సోమల పంచాయతీ దళితవాడలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అందరికీ ఆరోగ్యం అందరి బాధ్యత అనే నినాదంతో గ్రామంలో ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించి, ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే సమాజాన్ని కాపాడినట్టేనని వైద్య సిబ్బంది ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివ ప్రతాప్, సిబ్బంది రహీమా, చిన్నప్ప, అమర్‌నాథ్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుంగనూరు: ప్రజల ఆరోగ్య సమస్యలపై దష్టి పెట్టేందుకే అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటామని డాక్టర్ జస్వంత్ రాయల్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది నాగే నాయక్, ఆసుపత్రి నర్సులు పాల్గొన్నారు.



జోనల్ 4 సమీక్షకు మండల టీడీపీ నాయకులు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: నెల్లూరులో జోనల్ 4 సమీక్ష సమావేశంలో మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు శుక్రవారం పాల్గొన్నారు. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు మబ్బు దేవనారయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయమన్నారు. దీనికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పి.మోహన్ మురళి, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు బి.సుధాకర రెడ్డి, బి.యం.రవి తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నెల్లూరులో జోన్ 4 సమావేశానికి విచ్చేయనున్న సందర్భంగా కుప్పం నియోజకవర్గ టిడిపి నేతలు తరలివెళ్లి వెళ్ళారు. శుక్రవారం చంద్రబాబు నాయుడు ని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, గంజాయి మాఫియా, బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలింపు తదితర వాటిపై ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మునిరత్నం, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నేతలు రామ్మూర్తి, చిన్నకష్ణ, గంట్లప్ప గౌడు, గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పలు కార్యక్రమాల ద్వారా మండల ప్రజలకు తెలియజేశారని, అందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్టు మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం నెల్లూరులో రాష్ట్రస్థాయి తెదేపా సమీక్షా సమావేశం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, గంగప్ప మురారి రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.




భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పలు దళితవాడల్లోని చర్చిల్లో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం జరుపుకున్నారు. గంగాధర నెల్లూరు దళితవాడ సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఉపదేశకులు కరుణాకరన్ మాట్లాడుతూ మానవాళిని పాపము నుంచి విముక్తి చేయడానికి తండ్రి అయిన దేవుడు తాను సష్టించిన మనుషుల చేత ఏసుక్రీస్తు ప్రభువును సిలువ మరణానికి అప్పగించబడిన ఓ చారిత్రాత్మక దినమే గుడ్ ఫ్రైడే అన్నారు. మన పాపముల కొరకు ఏసుక్రీస్తు మరణానికి ప్రధాన కారణం మనపై ఆయన చూపిన హద్దులేని ప్రేమయేనని తెలిపారు. అనంతరం గంగాధర నెల్లూరు దళితవాడల్లో పలువురు క్రైస్తవులకు చెందిన చిన్నారులు, యువకులు, పెద్దలు ప్రార్థనలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభా మనేకర్ రాజేష్ , సంఘ పెద్దలు, భజన పెద్దలు, కోవిల్ పిళ్ళై, పిల్లలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: బీసీ కాలనీలో గల బేతేలారోన్



చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు చిన్న, పెద్ద తేడా లేకుండా నూతన దుస్తులు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్ బైబిల్‌లోని పలు అధ్యాయాల్లో ఏసుప్రభువు అందించిన ఏడు సందేశాలను వక్తలకు వివరించారు. అలాగే పలువురు ఏసుప్రభువు యొక్క సంకీర్తనలను ఆలపించారు. హాజరైన వక్తలకు క్రిస్టియన్లు పవిత్రంగా భావించే గంజిని దానం చేశారు. అలాగే కార్వేటినగరం నాలుగు రాళ్ల వద్ద ఉన్న యహోవా ఈరో చర్చిలో పాస్టర్ సరోజినీ అగస్టీన్ ఆధ్వర్యంలో ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ బాబు, సుజా సునీత, డిలమ్మ, బ్లసీ, ఇకైఇరసి తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్రంలోని ఆర్‌సిఎం చర్చ్, హోలీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఏసుప్రభు భక్తి పాటలు ఆలపించి యేసు ప్రభువు శిలను పురవీధుల్లో విహరించి విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ చిన్నప్ప రాజు, హోలీ ఫ్యామిలీ సిస్టర్స్, యువకులు మునిరాజు, రాజేంద్ర, బాలాజీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

